క్లుప్తంగా

పలువురు ఎస్సైల బదిలీలు

అద్దంకి రూరల్: రానున్న ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం జిల్లా వ్యాప్తంగా 15 మంది ఎస్సైలను ఎస్పీ వకుల్ జిందాల్ బదిలీ చేశారు. అద్దంకి నూతన ఎస్సైలుగా వేమూరు నుంచి జే. నాగరాజు, జిల్లా వీఆర్ చీరాల టూటౌన్ పీఎస్‌లో పనిచేస్తున్న డీ. రత్నకుమారి అద్దంకి ఎస్సైలుగా నియమితులయ్యారు. అలాగే సంతమాగులూరు ఎస్సై గా పనిచేసిన ఎంవీ శివకుమార్ బాపట్ల వీఆర్‌కు వెళ్లగా అమృతలూరు పీఎస్ నుంచి పీ. సురేష్ సంతమాగులూరు నూతన ఎస్సైగా నియమించారు. మేదరమెట్ల ఎస్సై పి. నాగశివారెడ్డి బల్లికురవకు, బల్లికురవ ఎస్సై వేమన బాపట్ల వీఆర్‌కు బదిలీ అయ్యారు. కొరిశపాడు ఎస్సై జీవీ చౌదరి బాపట్ల వీఆర్ బదిలీ అయ్యారు. భట్టిప్రోలు ఎస్సై ఏ. చంద్రశేఖర్ మేదరమెట్ల ఎస్సైగా వచ్చారు

ఈపూరుపాలెం ఎస్సై జనార్ధన్ బదిలీ

చీరాల: రూరల్ మండలం ఈపూరుపాలెం ఎస్సై పి.జనార్ధన్‌ను కర్లపాలెం పోలీసు స్టేషన్‌కు బదిలీ చేశారు. ఏడాదిన్నర క్రితం ఆయన వెదుళ్లపల్లి పోలీస్ స్టేషన్ నుంచి ఇక్కడకు ఎస్సైగా వచ్చారు.

మద్యం సీసాలు పట్టివేత

చినగంజాం: అక్రమంగా మద్యం అమ్ముతున్న మహిళ వద్ద నుంచి మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం మండలంలోని గొనసపూడి గ్రామంలో అక్రమంగా మద్యం కలిగి ఉన్న మహిళను అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ కే సురేష్ తెలిపారు. ఆమె వద్ద ఒక్కొక్కటి రూ.200 విలువ కలిగిన ఆరు మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

అంగన్‌వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

చినగంజాం: ఐసీడీఎస్ ఇంకొల్లు ప్రాజెక్ట్ పరిధిలో అంగన్‌వాడీ ఆయా పోస్టులకు అర్హులైన అభ్యర్థులు ఈనెల 19వ తేదీ నుంచి 27వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని సీడీపీవో ఎన్ ఝాన్సీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కారంచేడు మండలంలోని కారంచేడు 5, ఇంకొల్లు మండలం కొణికి 1, చినగంజాం మండలం పూలవారిపాలెంలో ఖాళీలున్నట్లు ప్రకటనలో తెలిపారు.

పింఛనుదారుల సర్టిఫికెట్ల ఆన్‌లైన్



ఆధారాలు సేకరిస్తున్న జిల్లా సంఘం ప్రతినిధులు

చినగంజాం: మండలంలో పింఛను పొందుతున్న 16 మంది రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల లైఫ్ సర్టిఫికెట్లను శుక్రవారం ఆన్‌లైన్ చేశారు. మండల రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారుల సంఘం అధ్యక్షుడు వై నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గంటా వెంకట స్వామి ఆధ్వర్యంలో స్థానిక భావన్నారాయణ స్వామి ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా సంఘం ఉపాధ్యక్షుడు బీ వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి టీ వెంకటేశ్వర్లు పింఛను దారుల వేలి ముద్రలను, ఐరిష్‌లను సేకరించి ఆన్‌లైన్ చేశారు. కార్యక్రమంలో వారితో రిటైర్డ్ ఉద్యోగులు అక్కల రామకృష్ణారెడ్డి, కుర్రి రామసుబ్బారావు, పల్లపోలు సాంబశివరావు, ప్రభాకర విఠల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆరోగ్యశ్రీతో పేద ప్రజలకు మేలు



హెల్త్‌కార్డుల పంపిణీ చేస్తున్న వైద్య సిబ్బంది

కారంచేడు: డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కారంచేడు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కే జెస్సీరాణి అన్నారు. శుక్రవారం ఆమె మండల కేంద్రమైన కారంచేడు–3 గ్రామ సచివాలయం పరిధిలో కొనసాగుతున్న వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం నూతన కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో కంటే ప్రస్తుత ప్రభుత్వంలో మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. అంతే కాకుండా ప్రతి ఒక్క అర్హునికి రూ.25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య సేవలు పొందే వీలుంటుందన్నారు.

డెమో రైళ్లను పొడిగించాలి

గిద్దలూరు రూరల్: డెమో రైళ్లను గిద్దలూరు వరకు పొడగించాలని బీజేపీ నాయకులు రైల్వే ఎస్‌డీజీఎం అరవింద్ మల్కేడేను శుక్రవారం స్థానిక రైల్వేస్టేషన్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. డబ్లింగ్ రైల్వే పనులను పరిశీలించేందుకు వచ్చిన ఆయనకు సమస్యను వివరించారు. తెనాలి నుంచి మార్కాపురం, కర్నూలు నుంచి నంద్యాల, కడప నుంచి నంద్యాల వరకు కొనసాగుతున్న డెమో రైళ్లను గిద్దలూరు వరకు పొడిగించాలని వారు కోరారు.

నేడు శింగరకొండలో షాపుల లీజుకు వేలం

అద్దంకి రూరల్: ప్రముఖ పుణ్యక్షేత్రం శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం వద్ద నూతనంగా నిర్మించిన 9 షాపులను లీజుకు ఇచ్చేందుకు నేడు శనివారం వేలం పాట నిర్వహిస్తున్నట్లు దేవస్థాన సహాయక కార్యదర్శి టి. సుభద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలవారు రూ. 1 లక్ష ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనాలని కోరారు.



శింగరకొండపాలెం నుంచి వెళ్తున్న అంబేడ్కర్ అభిమానులు



మోదేపల్లి నుంచి విజయవాడకు వెళ్తున్న నాయకులు



విజయవాడకు తరలుతున్న పంగులూరు మండల ప్రజలు

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ చారిత్రాత్మకం



జాగర్లమూడిలో విగ్రహావిష్కరణకు తరలివెళ్తున్న కార్యకర్తలు



బస్సు ముందు ఉన్న వెల్లలచెరువు గ్రామస్తులు



బల్లికురవ నుంచి విజయవాడ కదిలిన బస్సులు

- 206 అడుగుల అంబేడ్కర్ కాంస్య విగ్రహం
- అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు భారీగా తరలిన ప్రజలు
- బస్సులు, కార్లల్లో జాతరగా తరలిన వైనం

బల్లికురవ/జే.పంగులూరు/అద్దంకి రూరల్: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమ సమాజ స్ఫూర్తి, రాజ్యాంగ రూపశిల్పి భారతరత్న, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 206 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణకు కులమతాలకు అతీతంగా నాయకులు, ప్రజలు, పలు స్వచ్ఛంద సంస్థలు భారీగా తరలి వెళ్లారు. శుక్రవారం విజయవాడలోని స్వరాజ్ మైదానంలో సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఘనంగా ప్రారంభించారు.

☛ అంబేడ్కర్ విగ్రహా విష్కరణకు అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి వాహనాల్లో 2 వేల మందికి పైగా విజయవాడకు తరలివెళ్లారు. అద్దంకి పట్టణం , మండలంలోని కొత్తరెడ్డిపాలెం, చినకొత్తపల్లి, సింగరకొండ పాలెం, మోదేపల్లితోపాటు ప్రతి గ్రామం నుంచి బస్సుల్లో తరలివెళ్లారు. కొరిశపాడు మండలంలో ఎంపీటీసీ అనిల్ జెండా ఊపి ప్రారంభించారు.

☛ జే.పంగులూరు మండల పరిధిలోని 21 గ్రామాల నుంచి వందలాది మంది తరలి వెళ్లారు. ఎంపీడీఓ రామాంజినేయులు, మండల కన్వీనర్ స్వయంపు హనుమంతురావు ఆధ్వర్యంలో మండలంలోని నాయకులు, అంబేడ్కర్ అభిమానులు వెళ్లారు.

☛ బల్లికురవ ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ, ఉపాధ్యక్షుడు వీ సుబ్బారెడ్డి, పార్టీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లి అంజనీ ప్రసాదరెడ్డి, వల్లాపల్లి బల్లికురవ సొసైటీల అధ్యక్షులు మంచాల శ్రీనివాసరెడ్డి, గుర్రం రంగారావు, సర్పంచ్‌లు ఎంపీటీసీలు ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు అభిమానులు భారీగా వెళ్లారు. వాహనాలకు మండల ప్రత్యేకాధికారి బాల సుబ్రమణ్యం, ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, సచివాలయ సిబ్బంది జెండా ఊపి ప్రారంభించారు.

విజయవాడ తరలిన దళిత నాయకులు..

కారంచేడు/చినగంజాం/యద్దనపూడి: అంబేడ్కర్ కాంస్య విగ్రహ ప్రతిష్టను ప్రభుత్వం విజయవాడలో ఘనంగా నిర్వహించింది. కార్యక్రమానికి కారంచేడు మండలంలోని అన్ని గ్రామాల నుంచి దళిత నాయకులతో పాటు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. స్టాట్యు ఆఫ్ లిబర్టీ అమెరికాను గుర్తుకు తెచ్చేలా అంబేడ్కర్ విగ్రహం నిలుస్తుందని పలువురు నాయకులు చెప్తున్నారు.

☛ పర్చూరు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులు, పలు కార్లు, వివిధ వాహనాల్లో అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు బయలు దేరి వెళ్లారు. యద్దనపూడి మండలంలో ఆరు బస్సుల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, అంబేద్కర్ అభిమానులు భారీగా తరలివెళ్లారు. అంబేడ్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేసిన సీఎం జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని పలువురు కొనియాడారు.

చీరాల: విజయవాడలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ భారీ విగ్రహాన్ని సీఎం జగన్ ఆవిష్కరించారు. కార్యక్రమానికి చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో విజయవాడకు తరలివెళ్లారు. మున్సిపాలిటీలోని పలు వార్డులు, రూరల్ గ్రామాల నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు.



చీరాల: విజయవాడకు తరలివెళ్లిన వైఎస్సార్ సీపీ నాయకులు



కారంచేడు నుంచి విజయవాడకు తరలివెళ్తున్న ప్రజలు



పమిడిపాడు గ్రామం నుంచి వెళ్తున్న గ్రామస్తులు



పర్చూరు నుంచి తరలివెళ్తున్న బస్సులు

జగనన్న ఆరోగ్య సురక్ష కొండంత భరోసా



చీరాలలో పరీక్షలు చేయించుకుంటున్న ప్రజలు



వేటపాలెం: వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ బాలరాజు

చీరాల టౌన్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు కొండంత భరోసా కల్పించిందని ఎంపీడీవో నేతాజీ అన్నారు. మండలంలోని దేవాంగపురి గ్రామ పంచాయతీలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష–2 ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఐదుగురు వైద్యులతో 245 మందికి వైద్య సేవలు, రక్త పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ, ఈసీజీతో పాటుగా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. క్యాంపులో ఈవోఆర్డీ మురళీబాపూజీ, వైద్యులు శ్రీదేవి, ఆరోగ్యమిత్ర అనీల్, వైఎస్సార్ సీపీ నాయకులు, పంచాయతీ సెక్రటరీలు, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు ఉన్నారు.

408 మందికి వైద్య పరీక్షలు..

వేటపాలెం: మండల పరిధిలోని అక్కాయిపాలెం పంచాయతీ సచివాలయం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష–2 వైద్య శిబిరంలో 408 మంది వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక అధికారి ఐ కాశీవిశ్వనాథ్ మాట్లాడుతూ వైద్యశిబిరంలో ఆర్థోపెడిషన్, గైనకాలజిస్ట్, పందిళ్లపల్లి వైద్యధికారి పాల్గొని పరీక్షలు నిర్వహించారు. మరి కొంత మందికి వివిధ వైద్య పరీక్షల కోసం ప్రభుత్వ వైద్యశాలకు సిఫార్సు చేశారు.

353 మందికి వైద్య పరీక్షలు..

చినగంజాం: జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్–2 కార్యక్రమంలో బాగంగా మండలంలోని కడపకుదురు–2 సచివాలయం పరిధిలో మండల ప్రాథమిక పాఠశాలలో జగనన్న సురక్ష కార్యక్రమం వైద్యశిబిరం నిర్వహించారు. సంతరావూరు పీహెచ్‌సీ పరిధిలో 353 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కంటికి సంబంధించిన వ్యాధులను పరీక్షించి మందులు, కళ్లజోళ్లు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ జీ శివకుమారి, కార్యదర్శి ఎం సూర్యనారాయణ, డాక్టర్‌లు కే కీర్తి సరోజ్, బీ నాగేంద్రం, ప్రత్యేక వైద్యులు గైనకాలజిస్ట్ డాక్టర్ షణ్ముఖ శ్రీ,, పీడియాట్రిస్ట్ డాక్టర్ పృథ్వీ, ఈఓపీఆర్డీ ఎన్ వేణుగోపాలకృష్ణమూర్తి,హెల్త్ సూపర్‌వైజర్ వెంకటరమణ, శ్రీధర్, హెచ్‌ఈ మాధవి, హెచ్‌వీ వరదానం, ఫార్మసిస్ట్ శ్రీలక్ష్మి, లాబ్ టెక్నీషియన్ సుధ, హెల్త్ అసిస్టెంట్ విజయ ప్రసన్న, పాదిలి రాఘవ, ఏఎన్‌ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

బల్లికురవ: ప్రభుత్వం గ్రామాల్లోనే పేదలకు వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు ఓ వరమని ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య అన్నారు. శుక్రవారం ఉప్పమాగులూరు సచివాలయ పరిధిలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 362 మందికి పరీక్షలతో మందులు పంపిణీ చేశారు. వైద్యులు రమీజ్ అహమ్మద్, రవితేజ, రమేష్, రాజీ, సెక్రటరీ వరప్రసాదరెడ్డి, సచివాలయ సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.

పకడ్బందీగా కులగణన సర్వే



కొత్తూరులో కులగణన సర్వే చేస్తున్న సిబ్బంది



చీరాలలో కులగణను పరిశీలిస్తున్న ఎంపీడీవో

బల్లికురవ: ప్రభుత్వం చేపట్టిన కులగణన ఇంటింటా సర్వేకు సహకరించాలని ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య అన్నారు. 21 పంచాయతీలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లచే శుక్రవారం నుంచి ఇంటింటా సర్వే చేపట్టినట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ పూర్తి వివరాలు సర్వే టీమ్‌కు అందజేయాలన్నారు.

చీరాల టౌన్: కులగణనను వలంటీర్లు, సచివాలయాల ఉద్యోగులు సమర్ధవంతంగా నిర్వహించాలని ఎంపీడీవో కే నేతాజీ సూచించారు. మండలంలోని గ్రామ పంచాయతీల్లో శుక్రవారం ఎంపీడీవో ప్రారంభించారు. మండలంలోని ఈపురుపాలెం, దేవాంగపురి, సాల్మన్‌సెంటర్, రామకృష్ణాపురం, గాంధీనగర్, విజయనగర్ కాలనీ తదితర గ్రామాల్లో జరుగుతున్న కులగణను ఎంపీడీవో పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కులగణనకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన యాప్‌లో 17 అంశాలను నిశితంగా పూర్తి చేయించాలన్నారు. ఎంపీడీవోతో పాటుగా ఈవోఆర్డీ మురళీబాపూజీ, పంచాయతీల కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఉన్నారు.

శ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S No. 08/2015

అన్నారెడ్డి పెద్ద పాలంకమ్మ వగైరా వాద్దు వర్సెస్
రామిరెడ్డి యోగి రెడ్డి వగైరా ప్రతి వాద్దు

To:
D32 బాపనపల్లి అంజనేయ వరప్రసాదు, **S/o.** శేషాద్రి, డోర్ నెం.13–48, బందల్ల దొడ్డి బజారు, కారంచేడు గ్రామం, కారంచేడు మండలం, బాపట్ల జిల్లా. **D34** కొత్తూరి నాగ ప్రకాష్‌రావు, **S/o.** పరంధామయ్య, ఈపూరుపాలెం గ్రామం, చీరాల మండలం, బాపట్ల జిల్లా.

పై నెంబరు వాదులు దావ పరిహారము కోరి మీపై దావ దాఖలు చేసి ఉన్నారు. కనుకు మీకు ఏమైన అక్షేపణలు ఉన్నచో తే.**5-2-2024** ది ఉదయం గం॥10.30 ని॥లకు పై కోర్టువారు ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేకున్న మీరు పరోక్షముగా తీర్మాణం కాబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 05-02-2024

స్థలం: దరిశి
తేది: 19-01-2024

సం॥
వడ్డమాని శ్రీనివాసశాస్త్రి
అడ్వకేట్, దరిశి, ప్రకాశం జిల్లా.

క్రీడలతో ఉల్లాసం, ఉత్సాహం



వలపర్లలో విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న ఏవో బసవరాణి

బల్లికురవ: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు యువతీ, యువకుల్లో ఉల్లాసం ఉత్సాహాన్ని అందిస్తుందని మండల ప్రత్యేకాధికారి బాలసుబ్రమణ్యం అన్నారు. శుక్రవారం బల్లికురవలో మండల స్థాయి క్రికెట్ పోటీలు నువ్వానేనా అన్నట్లుగా జరిగాయి. బల్లికురవ–కూకట్లపల్లి, ఎస్ఎల్ గుడిపాడు–ముక్తేశ్వరం, నక్కబొక్కలపాడు–కూకట్లపల్లి మధ్య పోరు జరిగింది. ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, ప్రత్యేకాధికారి బాలసుబ్రమణ్యం, ఈవోఆర్డీ దాసరి సుమతి పోటీలకు పరిశీలించారు.

మార్టూరు: ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలలో భాగంగా మండల స్థాయి క్రికెట్ పోటీలు వలపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముగిశాయి. పోటీల్లో మొదటి స్థానంలో వలపర్ల, రాజుపాలెం ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నట్లు పీఈటీ రవి దేవరాజ్ తెలిపారు. విజేతలకు ఏవో బసవరాణి ట్రోఫీలు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో వస్త్రం నాయక్ ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.



బల్లికురవలో జరుగుతున్న క్రికెట్ పోటీలు

ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన

చీరాల టౌన్: ఎన్నికల సంఘం ఆదేశాలతో ప్రతి ఓటరు విధిగా ఈవీఎంలు (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్)పై అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్, ఏఈఆర్వో జీవి గుంట ప్రభాకరరావు సూచించారు. నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఆర్డీవో పి.సరోజిని ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఓటర్లకు ఈవీఎంలు, వీవీప్యాట్స్ పనితీరుపై పిట్టువారిపాలెం, తోటవారిపాలెం గ్రామాల్లో అవగాహన కల్పించారు. 106 చీరాల నియోజకవర్గానికి కేటాయించిన ఐదు ఈవీఎం, వీవీ ప్యాడ్స్‌లను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల వద్ద విధిగా అవగాహన కల్పిస్తున్నామని, ఓటర్లు అందరూ ఈవీఎంల పనితీరుపై అవగాహన పెంచుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఏఎస్‌వో రామకృష్ణ, ఆర్‌ఐలు ,వీఆర్వోలు ఉన్నారు.

15 కుటుంబాలు వైఎస్సార్ సీపీలోకి చేరిక



వైఎస్సార్ సీపీలోకి చేరిన కార్యకర్తలతో హనిమిరెడ్డి

బల్లికురవ: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా అందిస్తున్న సంక్షేమ పథకాల ఆకర్షణకు గ్రామాల వారీగా టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరేందుకు క్యూ కడుతున్నారని ఆ పార్టీ అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. గురువారం అర్ధరాత్రి మండలంలోని చిన అంబడిపూడి గ్రామంలో పల్లెపల్లెకు హనిమిరెడ్డి కార్యక్రమంలో భాగంగా బీసీ కాలనీ (వడ్డెర) చెందిన 15 కుటుంబాలకు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరారు. టీడీపీకి రాష్ట్రంతో పాటు అద్దంకి నియోజకవర్గంలో కూడా కాలం చెల్లిందన్నారు. మొక్క కొప్పరం, నిన్న చందలూరు, నేడు చిన అంబడిపూడి ప్రతి గ్రామంలో పార్టీని తనను ఆదరిస్తూ తనకు మద్దతు ప్రకటిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఓటుతో తనను ఆశీర్వదించాలని ప్రజలకు విన్నవించారు. పార్టీలో చేరిన వారిలో పల్లపు పూర్ణయ్య, పల్లపు పుల్లయ్య, తిరుపతయ్య, శ్రీను, కోవూరి అంకమ్మ, కోవూరి శ్రీను షేక్ ఫరీద్ తదితరులు ఉన్నారు. వీరందరికి హనిమిరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.